పౌరులెల్ల నిరసింప ప్రొద్దుపోకలకైన
బలుమాఱు నఱుగుట పాటిగాదు
దాసీజనులతోటి సరసముగాఁగూడి త్రి
ప్పరమాటలాడుట తగవుగాదు
తనకెంతయాప్తులైనను అన్యపురుషసం
సర్గంబుజేయుట జాడగాదు.
గీ. జనకగృహమునసైనను ♦ మనసువఱచి
కూర నారకు బంపుట ♦ గుణముగాదు
హాస్యకథలందు గీతవా ♦ ద్యములయందు
ప్రీతినెఱపుట మగువాలి ♦ రీతిగాదు. 34

(పరస్త్రీ సాంగత్యఫలము:- వారకాంతలోనిది)

సీ. మిత్రాప్త బంధుకళత్రమ్ములచే పోటు
ధనజనాదరణ నిద్రిలకు చేటు
రోగముల్దగుల సల్గురిలోన నగుబాటు
సమ కులాచార పద్ధతికిలోటు
పరలోకసుఖదేహ బలవస్త్రులకులోటు
చానమగడువిన్న చావుచేటు
పగవారువిన్నచో పలువురితోపాటు
జనపతిగన జెరసాలచేటు
గీ. పరసతులపొత్తు గోరిన ♦ సారెకిట్టి
గతులు గలుగక మానవు ♦ గానవిట్టి
చేష్టలనుమాని భార్యల ♦ చెట్టబట్టి
నడచుటయె మేలు దుష్బుద్ధి విడచిపెట్టి. 35

(వేశ్యాసాంగత్యఫలము.)

చ. తనసతిఁ రోయుఁ గొట్టి, బుధపాత్రకరంబుల దిట్టుఁ గొండు, స
జ్జనులసతంబు దూష్యమును సల్పుటమూడ ♦ లమోక్షలోకముఁ

(భోజరాజీయములోనిది:)

సీ. కొండలెల్లను వెండికొండబోలఁగ గాము
దనుమందు ప్రమథ బృందంబులెలువ
జలధులన్నియు దుగ్ధ జలధిబోలఁగ జక్రి
పాణిమెచ్చులనైన బవ్వళింప
సతులందరును సరస్వతిఁబోలగను బ్రహ్మ
శంకించి మరితన భామ నెఱుఁగ
దంతులన్నియు నభ్రి దంతిబోలగ వజ్రి
తనదంతి కంసున దప్పితిరుగ
గీ. దెసలగలయఁబర్వి ♦ వసుమతీ తలమెల్ల
నిండియాకసమున ♦ నివ్వటిల్లి
తారహారహీర ♦ ధవళ్యైచంద్రికా
జాలముల్లసిల్లె ♦ జగమునందు. 54

(చాటుధార)

సీ. అతఁడు గోపాలకుం డితఁడు భూపాలకుం
డెలమి నాతనికంటె నితఁడు ఘనుఁడు
అతఁడు కంసధ్వంసి యితఁడు పాపధ్వంసి
నెలమి నాతనికంటె నితఁడు ఘనుఁడు
అతఁడు యాదవపోషి యితఁడు యాచకపోషి
నెలమి నాతనికంటె నితఁడు ఘనుఁడు
అతఁడు పాండవపక్షుఁ డితఁడు పండితరక్షుఁ
డెలమి నాతనికంటె నితఁడు ఘనుఁడు
గీ. పల్లెకాతండు పట్టణ ♦ ప్రభువితండు
స్త్రీలకాతండు పద్మిని ♦ స్త్రీలకితఁడు

